579) సామంతం / ఝుంఝూటి

ప॥ పొదలిన వీడెపుం బుక్కిళ్ళో తమ । చొదుకుల చెమటల చెక్కిళ్ళో ॥

చ॥ ఆముకొని యధరామృత వేళల । మోముల మోముల మొక్కిళ్ళో ।
కామినుల మకరికా పత్రమ్ముల । చిమక దొంతరల చెక్కిళ్ళో ॥

చ॥ కయ్యపు గౌగిట కలికి రచనలను । నెయ్యపు బులకల నిక్కిళ్ళో ।
ముయ్యని మోహపు ముచ్చట మురిపెపు । తొయ్యలి పాదపు దొక్కిళ్ళో ॥

చ॥ మొలక లేనగవు మోముల గోళ్ళ । నులిమెటి వదనపు నుక్కిళ్ళో ।
అలమేల్ మంగకు నా వేంకటపతి । తలపు లొసంగిన దక్కిళ్ళో ॥